సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● డీఎంహెచ్ఓ కోటాచలం

నేరేడుచర్ల :అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 5 : సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. నేరేడుచర్ల, గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన ఆశ వర్కర్ల సమావేశంలో మాట్లాడారు. గృహాల సమీపంలోని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలు దరి చేరకుండా ఉంటాయన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన సూపర్వైజర్ శ్యాంసుందర్ రెడ్డి, జయమ్మను ఘనంగా సన్మానించారు. అంతకముందు రెండు పీహెచ్సీలలో రికార్డులను, ఆసుపత్రి ఆవరణాలను పరిశీలించారు. నేరేడుచర్ల వైద్యాధికారి నాగిని, సౌమ్యశ్రీ, సీహెచ్ఓలు శ్రీనివాస్, నర్సింహ, సూపర్వైజర్లు ఉన్నారు.

అనుమతి లేని క్లినిక్ సీజ్

సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సమీపంలోని శ్రీ సత్యనారాయణ క్లినిక్ను డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం గురువారం తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో సీజ్ చేసి రిజిస్ట్రేషన్ను రద్దు చేశారు. తనిఖీలో డిప్యూటీ డీఎంహెచ్ఓడాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ అనితా రాణి, పి. వీరయ్య పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతు చేపట్టాలని ధర్నా

కుడ కుడ రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 5 : జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులకు వెంటనే మరమ్మతు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కుడకుడ రోడ్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడారు. మున్సిపాల్టీ పరిధిలోని రోడ్లన్నీ గుంతల మయమై ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పది రోజుల కింద మొక్కుబడిగా పూడ్చిన గుంతలు గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో మరింత లోతుగా మారి వాహనాలు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, సభ్యులు కారింగు వెంకన్న, నాయకులు కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్, పేర్ల నాగన్న, ఎస్కే సయ్యద్, చంద్రకళ ఉన్నారు.

స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : ఏపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం కర్ణాకర్

నూతనకల్; సెప్టెంబర్ 5:స్త్రీ నిధి రుణాలను స్వయం సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఉండాలని ఏపీఎం కర్ణాకర్ అన్నారు. మండలకేంద్రం, తాళ్లసింగారం గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు స్త్రీ నిధి రుణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్త్రీ నిధి ద్వారా మహిళలు రుణాలు పొందవచ్చునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీసీ ముత్తయ్య, సరస్వతి, మహిళ సంఘాలు నాయకులు తదితరులు ఉన్నారు.

ఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉంచాలి : బీఆర్ఎస్

నిరసన అనంతరం మాట్లాడుతున్న నాయకులు

చిలుకూరు, సెప్టెంబర్ 5 :మండలంలోని బేతవోలు ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోదకాలు, మందులు, సీజనల్ వ్యాధులు అందుబాటులో లేవని బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆపార్టీ నాయకులు మాట్లాడతూ ఆరోగ్య కేంద్రంలో బోధకాలు మందులు లేవని , మందుల గురించి అడిగితే జిల్లా నుంచి రావడం లేదని వైద్య సిబ్బందే సమాధానం ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అక్కినపల్లి జానకీరామాచారి, గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీను, తాళ్లూరి ప్రసాద్, లింగయ్య, శ్రీను పాల్గొన్నారు.

మూసీకి భారీగా వరద

జాజిరెడ్డిగూడెం బ్రిడ్జివద్ద మూసీ పరవళ్లు

అర్వపల్లి సెప్టెంబర్ 5: గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హైదరాబాద్, వరంగల్ జిల్లాల నుంచి వస్తున్న వరద నీటితో మూసీ ప్రాజెక్టులోకి భారీగా వచ్చి చేరుతోంది. ఇప్పటికే మూసీ గేట్లు తీసి దిగువకు నీరు వదులుతున్నప్పటికీ జాజిరెడ్డిగూడెం బ్రిడ్జి వద్ద ప్రమాదస్థాయికి మించి మూసీ ప్రవహిస్తున్నది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని అధికారులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్కు 200/- ప్రతి అదనపు లైన్కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
పూర్తి వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: దర్గపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరు: 9182777638

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

● జిల్లా శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పక్కన ఎస్పీ సన్ప్రీత్ సింత్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 5 : ఈ నెల 7 నుంచి 16వరకు నిర్వహించనున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారంగణేశ్ ఉత్సవాలు, మండపాల ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన జిల్లా శాంతి సంఘ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. భద్రత పరంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లు తదితర అంశాలపై ఎస్పీకి కలెక్టర్ సూచనలు చేశారు. విగ్రహాల ఏర్పాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మత పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యుల సూచనలు తీసుకున్నారు. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ పర్యావరణ రక్షణకు మట్టి విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. శానిటేషన్ విభాగం అన్ని విగ్రహాల వద్ద పారిశుధ్యానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు ఆన్లైన్ అనుమతి తీసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాట్లు, గజ ఈతగాళ్లు, అందుబాటులో పెట్టడం, శానిటేషన్ చేయడం, క్రేన్లు ఏర్పాటు, ఫైర్ సెఫ్టీ తదితర ఏర్పాట్లను సమన్వయంతో చేయాలన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మవద్దని ఉత్సవ కమిటీలు ఎల్లప్పుడు మండపాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. మండపాలకు 24గంటల భద్రత కల్పిస్తామని షిఫ్టుల వారీగా సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. సమావేశంలో అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల నుంచి ఉత్సవ కమిటీ సభ్యులు రుక్మారావు, చకిలం రాజేశ్వర్రావు, రమేశ్, కక్కరేణి శ్రీనివాస్,అదనపు ఎస్పీ నాగేశ్వర్రావు,మత పెద్దలు హఫీజ్ ఖలీల్, ఫకృద్దీన్, మజహర్, రుకుముద్దిన్, అబ్దుల్లా, జలీల్, జాని, అంజద్ అలీ, రియాజుద్దీన్, అధికారులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ హాజరు పరిశీలన

సూర్యాపేట, సెప్టెంబర్ 5: కలెక్టరేట్లోని ఉద్యోగ ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరు వేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని బయోమెట్రిక్ హాజరును ఆయ న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు విధిగా సమయానికి హాజరు కావాలన్నారు. అనంతరం రైతుల సందేశాలు తీర్చడానికి ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను ఆయన పరిశీలించి రోజువారి కాల్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఫోన్ చేస్తే సంబంధిత మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలన్నారు.

లేబర్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

కోదాడ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ చెందిన లారీ డ్రైవర్ గంట అంజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులకు లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రూ. 6.10 లక్షల మూడు చెక్కులను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అందించారు.అందించారు. లేబర్ ఆఫీసర్ జగదీశ్కుమార్, విజయలక్ష్మి, సందీప్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

● తిరుమలగిరిలో డయల్ యువర్ కార్యక్రమంలో చైర్పర్సన్ అనసూయ

కార్యక్రమంలో మాట్లాడుతున్న అనసూయ

తిరుమలగిరి, సెప్టెంబర్ 5 : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చైర్పర్సన్ అనసూయ తెలిపారు. మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్య పరిష్కారానికి చేపట్టిన డయర్ యువర్ చైర్పర్సన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యం గా డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి నల్లాల ఏర్పా టు తదితర అంశాలతో ప్రజలు ఫోన్ ద్వారా ఆమెకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులకు సమస్యలు వివరిస్తామని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సుందరయ్య కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య చైర్మన్కు వినతి పత్రం అందజేశారు.

రుణమాఫీ జరిగే వరకు దరఖాస్తులు స్వీకరించాలి : బీఆర్ఎస్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 5 :రైతులందరికీ రుణమాఫీ జరిగే వరకు కుటుంబాన్ని నిర్ధారణ చేసి దరఖాస్తులను స్వీకరించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు గురువారం కోరారు. మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నమోదు ప్రక్రియ గడువు విధించకుండా నిర్ధారణ వేగవంతం చేయాలన్నారు. సర్వర్ లోపం వల్ల నమోదు ప్రక్రియ సజావుగా జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటి వరకు అధికారుల గణాంకాల ప్రకారం 50 శాతం మాత్రమే కుటుంబ నిర్ధారణ చేశారని తెలిపారు. వివిధ కారణాలో రైతు రుణమాఫీ కాలేదని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి షరతులు తేకుండా రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని కోరారు.

మాజీ మంత్రులపై దాడి సిగ్గు చేటు

నూతనకల్, సెప్టెంబర్ 5 : ఖమ్మం జిల్లాలో వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రులు హరీశ్రావు, జగదీశ్రెడ్డి, అజయ్కుమార్, సబితాఇంద్రారెడ్డి వాహనాలపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం సిగ్గు చేటని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. మండలకేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాలు కురుస్తున్న పట్టింపులేకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల ఎంతో మంది చనిపోయారన్నారు.సమావేశంలో మాజీ సర్పంచ్ చూడి లింగారెడ్డి, నాయకులు బత్తుల సాయిల్, గాడ్దుల లింగరాజు, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్, ఉప్పుల వీరుయాదవ్, బత్తుల విజయ్, కనకటి మహేశ్, మొగుళ్ల వెంకన్న, కోత్వాల మహేశ్, వీరమల్ల యాదగిరి ఉన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 5 : నేరేడుచర్ల గురుకుల పాఠశాలలో క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న బుధ వారం ముగిశాయి. విజేతలకు లయన్స్ క్లబ్ సభ్యుడు తాటికొండ జానకీరాంరెడ్డి సాయంతో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, ప్రధానోపాధ్యాయులు బట్టుమధు, శ్రీనివాస్, వ్యాయమ ఉపాధ్యాయులు ఏసుపాదం, శ్రీనివాస్, అశోక్, భాస్కర్, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి ఉన్నారు.

పట్టుబడిన మద్యం బాటిళ్లు ధ్వంసం

సూర్యాపేటలో మద్యం ధ్వంసం చేస్తున్న పోలీసులు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 5 : గత సంవత్సర కాలంలో ఎన్ఫోర్స్మెంట్లో పట్టుబడిన మద్యాన్ని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్,ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులతో గురువారం పట్టణ పోలీసు స్టేషన్ వెనుక భాగంలో పట్టణ సీఐ, ఎస్ఐ, పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు మద్యాన్ని ధ్వంసం చేశారు. 72కేసుల్లో రూ.2.5లక్షల విలువ చేసే మద్యం బాటిళ్లను పగులగొట్టినట్లు పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మనాయక్ ఉన్నారు.

నాగారంలో..

తిరుమలగిరి(నాగారం): జిల్లా ఎస్పీ, ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాగారం పోలీస్ స్టేషన్లో 2023-24 సంవత్సరానికి నమోదైన 36 లిక్కర్ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మణ్ నాయక్, తుంగతుర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రజిత, సబ్ ఇన్స్పెక్టర్ మూర్తి, ఎస్ఐ అవిల య్య ఆధ్వర్యంలో 243 లీటర్ల మద్యం, బీర్లను గురువారం ధ్వంసం చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటయ్య, రైటర్ శేఖర్, కానిస్టేబుళ్లు నారాయణ రెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

వన ముత్యాలమ్మ బోనాల మహోత్సవం

బోనాలతో ఆలయానికి వస్తున్న మహిళలు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 5 : జిల్లా కేంద్రంలోని పాత ఎస్పీ కార్యాలయం సమీపంలోని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం బోనాల మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయం నుంచి మాదనవీన్ రేవతి మొదటి బోనంతో డప్పు చప్పుళ్లు నడుమ భారీ ర్యాలీతో వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎల్గూరి గోవింద్, ప్రధాన కార్యదర్శి గునగంటి కృష్ణ మాట్లాడుతూ తర తరాలుగా వన ముత్యాలమ్మకు బోనాలు సమర్పించడం అనవాయితీగా వస్తుందన్నారు. వన ముత్యాలమ్మ దీవెనలతో గౌడ కుటుంబాలన్నీ చల్లగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి కెక్కిరేణి సత్యనారాయణ, డైరెక్టర్లు బొమ్మగాని మారయ్య, పొడిశెట్టి వెంకన్న, ఐతగాని జనార్దన్, ఎల్గూరి లక్ష్మి, కప్పల శశిరేఖ, మాదనవీన్ రేవతి, బత్తుల సైదులు త పాల్గొన్నారు.

వరద ముంపు గ్రామాల్లో పారిశుధ్య పనులు ప్రారంభం

కోదాడ రూరల్, సెప్టెంబర్ 5 : భారీ వానలు, వరదలకు గురైన మండల పరిధి తొగర్రాయి, కూచిపూడి, రెడ్లకుంట, చిమిర్యాల గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా గురువారం ఎంపీడీఓ రాంచదర్రావు అధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మురుగు నీటిని తొలగించడం, వరదలకు కొట్టుకుని వచ్చి చెత్తను తొలగించడం, ప్రతి వీధిలో బ్లీచింగ్ చల్లించి, దొమలు ప్రబలకుండా నివారణ మందు స్ప్రే చేశారు. తొగర్రాయిలోవరదకు కొట్టుక పోయిన అంతర్గంగా రహదారిని గ్రామానికి చెందిన దాతల సహకారంతో ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డుపై గ్రామస్తులు రాకపోకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాండురంగన్న, కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని యూనిట్గా నష్ట పరిహారం అంచనా వేయాలి

● బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్

కోదాడ రూరల్, సెప్టెంబర్ 5 : ఇటీవల కురిసిన వర్షానికి అధికారులు గ్రామాన్ని యూనిట్గా తీసుకుని పంట నష్టాన్ని అంచనా వేయాలని కూచిపూడి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్నాయుడు కోరారు. ఈ మేరకు గురువారం ఏఓ పాలెం రజినికి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఎకరాను పరిశీలించి పరిహారంతో పాటు కొట్టుకపోయిన విద్యుత్ మోటార్లకు పరిహారం అందించేందుకు సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో ఏఈఓ మహేశ్, శెట్టి చంద్రయ్య, లింగారావు, చాప నాగేశ్వర్రావు, రెడ్డపూడి కొండా, మందలపు శ్రీను, రాఘవయ్య, వెంకట్, గోపి, గోవిందస్వామి, నరేశ్, తిరపతయ్య పాల్గొన్నారు.

దెబ్బ తిన్న గృహాల పరిశీలన

మఠంపల్లి: భారీ వర్షాల కారణంగా వరదల్లో నీట మునిగి నష్టపోయిన ఇండ్లను పరిశీలించి నష్టంపై నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఆర్ఐ గిరి తెలిపారు. మండల కేంద్రంతో పాటు రఘునాథపాలెం,కామంచి కుంటతండా తదితర గ్రామాల్లో గురువారం ఇంటింటికీ తిరిగి పరిశీలించి వివరాలు సేకరించారు.

పంట నష్టం వివరాలు సేకరణ

చిలుకూరు:మండలంలోని నారాయణపురం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను గురువారం మండల వ్యవసాయాధికారులు పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేసి వివరాలను నమోదు చేస్తున్నారు. కార్యక్రమంలో ఏఓ శ్రీధర్ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులు దరఖాస్తు చేసుకోవాలి

మఠంపల్లి :భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ శ్రీనివాస్ తెలిపారు.పంట నష్టపోయిన రైతులు తమ పట్టాదారు పాస్పుస్తకం,వివరాలతో వ్యవసాయశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటేఏఈఓలు వచ్చి వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు. వివరాలకు ఏఈఓలను సంప్రదించాలన్నారు.

మట్టి విగ్రహాలను పూజించాలి

● సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ

మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న చైర్పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 5 : మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని సంరక్షించాలని మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వార్డుకు రెండు చొప్పున మట్టి వినాయక విగ్రహాలను గురువారం పంపిణీ చేసి మాట్లాడారు. కెమికల్స్తో చేసిన గణేశ్ విగ్రహాలను పెట్టడంతో జల కాలుష్యం ఏర్పడి అనేక జీవరాశులకు ప్రాణసంకటంగా మారుతుందన్నారు. కాలుష్య రహిత మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరూ పూజించాలన్నారు. మట్టి వినాయక విగ్రహాలు పూజించడంతో కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బ ంది ఉన్నారు.

జనాభా దామాషా ప్రకారం కుల గణన చేపట్టాలి

● మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హస్సేన్

హుజూర్నగర్: మాట్లాడుతున్న హస్సేన్

హుజూర్నగర్, సెప్టెంబర్ 5:జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కులగణన వెంటనే చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హస్సేన్ అన్నారు. పట్టణంలోని ఆర్అండ్బీ గెస్ట్హౌస్ లో గురువారం ఆయన మాట్లాడారు. ఎస్సీలకు 25, ఎస్టీలకు 10, బీసీ 50 శాతం రిజర్వేషన్లు పెంచాలన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో కొన్ని కులాలు ఆందోళనలు గురైనట్లు తెలిపారు. 25 ఏండ్ల నుంచి 59 ఎస్సీ కులాలలో మాదిగలు ఎక్కువశాతం ఉద్యోగాలు, ఎస్సీ కార్పొరేషన్ నిధులు దళితులకు 3 ఎకరాల భూమి,దళిత బంధు, ఎస్సీ అభివృద్ధి లాంటి సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ మాల సోదరులను నిందించడం తగదన్నారు. మలమహానాడు నాయకులు ఇట్టిమల్ల శ్రీనివాసరావు, బెంజిమెన్, వీసంరాములు, రాములు, రామకృష్ణ, విమన్ పాల్గొన్నారు.

గురప్పావాగుపై ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న తానీల్దార్ ఆంజనేయులు

మునగాల, సెప్టెంబర్ 5 : మండలంలోని తాడ్వాయి గురప్పావాగుపై నూతన ఫార్మేషన్ రోడ్డు నిర్మించాలని తానీల్దార్ ఆంజనేయులు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గతంలో ఉన్న ఫార్మేషన్ రోడ్డు నిర్మించేందుకు ఇటీవల కురిసిన వానలకు కొట్టుకుపోయింది. దాంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎంపీడీఓ రమేశ్, పీఆర్ ఏఈ, విద్యుత్ అధికారులు, మాజీ వైస్ ఎంపీపీ కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, వేనేపల్లి వీరబాబుతో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలను తీసుకుని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

కోమటికుంట చెరువు తూములు ధ్వంసం

ధ్వంసమైన కోమటికుంట చెరువు తూము

చిలుకూరు, సెప్టెంబర్ 5: మండలంలోని బేతవోలు కోమటికుంట చెరువు తూమును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు ఈ ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. చెరువు భూమి ఆక్రమణదారులు ఉద్దేశపూర్వకంగానే తమ అక్రమంగా భూములు నీట మునగకుండా ఉండేందుకు కావాలనే తూమును పగులకొట్టి షట్టర్ పక్కకు వేశారు. తక్షణమే అధికారులు స్పందించి తూము పగులకొట్టిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు తూముకు మరమ్మతు చేయాని రైతులు కోరారు. గతంలోను చెరువు తూములు పగులకొట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

వరద బాధితులకు తక్షణ సాయం అందించాలని వినతి


తాసీల్దార్కు వినతి పత్రాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అనంతగిరి, సెప్టెంబర్ 5: వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలని, బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని బీఆర్ఎస్ మండల నాయకులు గురువారం కార్యాలయంలో తాసీల్దార్ హిమబిందుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్లా భూపాల్రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చనుపల్లి, కృష్ణాపురం, గోండ్రియాల, కొత్త గూడెం గ్రామాలను పాలేరు వాగు ముంచెత్తిందన్నారు. గ్రామస్తులకు, రైతులకు పరిహారం అందేవరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు అప్జల్, సైదా, పందిరి వీరయ్య, పోరళ్ల సత్యనా రాయణ, పూర్ణచందర్రావు, బోసు, భిక్షం, సైదులు, ఏడుకొండలు పాల్గొన్నారు.

నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి : సీపీఎం

తుంగతుర్తి(తిరుమలగిరి), సెప్టెంబర్ 5 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్ట పోయిన రైత